# హైడ్రాలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించిన హైడ్రా కమిషనర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 27(డి డి 9 వార్త): హైడ్రా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్వరాష్ట్ర సాధనలో ఆయన సేవలు గణనీయమైనవని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు కొనియాడారు. స్వాతంత్ర సాధనతో పాటు.. రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు ఆదరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.


DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబర్ 28, 2025






- ప్రమాద భరితంగా వాజేదుభద్రాచలం రోడ్లు
- రాళ్లు రప్పలు శిథిలావస్థలో బ్రిడ్జిలు
- ఇసుక లారీలతో రోడ్లు ఛిద్రం
- విచ్చల విడిగా ఇసుక ర్యాంపుల అనుమతులు
- అధిక లోడ్ తో యథేచ్ఛగా రాకపోకలు


2,3 లో


# నరకం చూపిస్తున్న రహదారులు

## ఆదమరిచారో అంతేసంగతులు

ఇసుక లారీల కారణంగా నిత్యం ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వందల సంఖ్యలో లారీలు క్రమం తప్పకుండా తిరుగుతూ ఉండడంతో రహదారులన్నీ సర్వనాశనం అయిపోయాయి. ప్రజల గోడును పట్టించుకోని పాలకులు వారి చావు వారే చస్తారు అనే రీతిలో వ్యవ హరిస్తున్నారు. ఓవైపు ఇసుక మాఫియా ఆగడాలు మరోవైపు ఇసుక లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది క్షణక్షణం భయం భయం ఇక్కడ ప్రజలు జీవనం సాగిస్తున్నారు. జనం ఘోష పట్ల రాజకీయ పక్షాల సైతం సరైన రీతిలో స్పందించడం లేదు . అత్యంత భయానకంగా ఉన్న రహదారుల సమస్యపై అన్ని రాజకీయ పార్టీలు మొక్కుబడి తంతులా ఆందోళనలు చేస్తున్నాయే తప్ప అటు పాలకుల్ని ఇటు అధికారులను కదిలించేందుకు వారి పోరాటాలు సరిపోవడం లేదనేది నగ్నసత్యం

**- డిడి9 వార్త భద్రాచలం**

## జెడ్పిటిసి, ఎంపిపి స్థానాలకు

# రిజర్వేషన్లు ఖరారు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ
- పారదర్శకంగా రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది
- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ దివాకర


7 లో




## కొండా లక్ష్మణ్ బాపూజీ

# జయంతి వేడుకలు

- తెలంగాణ సాధన కోసం, జీవితాంతం పోరాడిన నేత
- పిఏసి చైర్మన్ గాంధి


4 లో






# నరకం చూపిస్తున్న రహదారులు





## ఆదమరిచారో అంతేసంగతులు

- ప్రమాద భరితంగా వాజేడుభద్రాచలం రోడ్లు
- రాళ్లు రప్పలు శిథిలావస్థలో బ్రిడ్జిలు
- ఇసుక లారీలతో రోడ్లు ఛిద్రం
- విచ్చల విడిగా ఇసుక ర్యాంపుల అనుమతులు
- అధిక లోడ్ తో యథేచ్ఛగా రాకపోకలు





**డిడి9 వార్త భద్రాచలం :** భద్రాచలం నుండి వాజేడు ప్రయాణం సుమారు 130 కిలోమీటర్ల ఉండుంది ఈ రోడ్డు పై ప్రయాణం అంటేనే ప్రాణం పోతుందేమో అన్నట్లు గుండెని అర చేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ ప్రయా ణం కోనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ ప్రాంతంలో ఇసుక రీచ్ లు అధికంగా ఉన్న కారణంగా రోడ్లు అన్ని పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారి అసల రోడ్ల పై ప్రయాణం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది దీని వలన ఐదు గంటలు పట్టాల్సిన సమయం పది గంటలు అయినా సరిపోడంలేదు అంటే రోడ్ లు ఎలా ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు మరొక వైపు రోడ్లపై లారీలు ఏకదాటిగా 40,50 ఒకేసారి రావడంతో వాహనాలు నడపాలంటే క్షణ క్షణం భయం భయంగా ఉం టుంది, ఆదమరిస్తే లారీల కిందకు వెళ్లిపోయి ప్రాణాలు సైతం పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి,అంతే కాక వందల కొలది లారీల ను రోడ్లకు ఇరువైపుల నిలపడం కారణంగా వాహనాలు వెళ్లుటకు స్థానం కూడా లేకుండా పోవడంతో ఆ మార్గం గుండా ప్రయాణం అంటే ప్రాణసంకటంగా మారింది ఇసుక రీచ్ ల పేరుతో ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్న చూస్తూ ఊరుకోవడం తప్ప ఏమీ చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఈ ప్రాంత వాసులు ఉన్నారు లారీల్లో పరిమితి కి మించిన లోడ్ ఇసుక వేసుకుని రావడం కారంగానే ఈ రోడ్లు పాడయ్యాయి అనేది జగమెరిగిన సత్యం గతంలో కూడా అధిక లోడ్ లు వేసుకొస్తున్నారని చెకింగ్ జరిపి దొరికిన వారిపై కేసులు నమోదు చేసిన సంఘటనలు కూడా లేకపోలేదు అయినప్పటికీ అధికారులు కానీ అధికారి పార్టీ నాయకులు గానీ వారి మీద చర్యలు తీసుకోరు అంతేకాదు ఇక్కడ ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ని గిరిజన సొసైటీ లకు కేటాయించాలి అయితే పేరు కి మాత్రం ఆ సొసైటీ లు గిరిజనులకు ఇచ్చారు నడిపేదంతా ఆంధ్ర పెత్తందారులే ఆ గిరిజన సొసైటీ సభ్యులు మాత్రం అక్కడే కూలీలుగా పని చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇసుక లారీల వలన ఈ ప్రాంత రోడ్లు బాగా పాడయ్యాయి అయినా సరే ఆర్& బి అధికారులకు పట్టదు,ఇప్పుడు లారీలు ఎలా టాక్స్ కడుతుందో మిగతా వాహనాలు కూడా అలాగే కడుతున్నారు కదా అంటే ఆ రోడ్ ఒక్క లారీల కు మాత్రమే పరిమితం అయ్యి లారీల వలన కోట్లు విలువ చేసే రోడ్లు పాడయ్యిపోతుంటే ఆర్&బి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థంకాని పరిసితి నెలకొంది. ఈ నాయకులను ఓటు వేసి గెలిపించిన పాపానికి వారే మాప్రాణాలు తీస్తుంటే చూస్తూ ఊరుకోక ఏమీ చెయ్యలేక పోతున్నాం అంటూ ప్రజలు వాపోతున్నారు



ప్రమాదకరంగా శిథిలావస్థ లో అల్లివాగు బ్రిడ్జి





---



వైద్యుడిగా ప్రజల నాడి తెలిసిన నాకు ప్రజల సంక్షేమం ప్రజల అభివృద్ధే ముఖ్యం ఇప్పటికే ధ్వంసమైన రోడ్లు సర్వే చేయించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 44 కోట్లు మంజూరు చేసారు ఈ పనులను HAM కింద చేపట్టడం సాధ్యం కానందున అదనపు గ్రాంట్ నిధులు కేటాయించేందుకు సూచనలు ఇచ్చారు ఆ ప్రక్రియ కూడా ప్రారంభం అయ్యిందన్నారు

**డాక్టర్ తెల్లం వెంకట్రావు, శాసనసభ్యులు**
**భద్రాచలం నియోజకవర్గం**

---



భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా 22 ఇసుక ర్యాంపులకు అనుమతులు ఇవ్వడంతో ఇసుక లారీలు పరిమితికి మించి లోడ్ లతో రవాణా చేయడం వలన భద్రాచలం నుండి మొదలుకొని వాజేడు వరకు ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యింది ప్రభుత్వంకు ఏజెన్సీ లో ఉన్న ఖనిజ సంపద ఇసుక మీద ఉన్న శ్రద్ధ, ప్రజల ఆరోగ్యం పైన లేదు ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు

**మానే రామకృష్ణ , భద్రాచలం**
**బి ఆర్ ఎస్ నియోజకవర్గ బాధ్యులు**

---



టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల పై చిత్తశుద్ధి ఉండేది అందుకే ప్రజల అవసరాలు అడగకుండానే తీర్చేవాళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు అందుకే ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారు రోడ్ల సమస్య పరిష్కరించకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

**బోదెబోయిన బుచ్చయ్య మాజీ వ్యవసాయ**
**మార్కెట్ కమిటీ చైర్మన్ చర్ల**

---



గత ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు సరిగా వేయలేకపోయారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాడైపోయిన రోడ్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క, , ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. వారు వెంటనే స్పందించి పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్ల కోసం నిధులు కూడా కేటాయించడం జరిగినదని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించి కొత్త రోడ్లు వేస్తామని అన్నారు.

**చిడేమ్ మోహన్ రావు**
**PACS అధ్యక్షులు, వెంకటాపురం**

---



కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా గాని రోడ్లని పట్టించుకోవడం లేదు ఇసుక లారీలు రాత్రనకా పగలనకా తిరగడం వలన రోడ్లన్నీ సర్వనాశనం అయ్యాయి ఎన్ని సార్లు పాలనాధికారికి విన్నవించుకున్న పట్టించుకోని పాలనాధికారి, అధికారులు. ఇదే విధంగా ఉంటే దసరా తర్వాత రోడ్ల కోసం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తాం

**టిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం**
**మండల అధ్యక్షులు, గంప రాంబాబు..**

---



ఇసుక రీచ్ ల పేరుతో ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు,లారీలకు ఒక టైమ్ అది నైట్ టైం కేటాయిస్తే వాహనదారులకు కొంతమేర సమస్యకు పరిష్కారం అవుతుంది అలాగే రోడ్ల మరమ్మతులు త్వరగా ప్రారంభించాలని లేదంటే ఉద్యమమే

**పెనుమల్ల రామకృష్ణ రెడ్డి**
**టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు , వాజేడు**

---



ప్రాంతంలో ధ్వంసం అయిన రోడ్లకు మరమ్మతులు చేయాలని గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర, మండల వ్యాప్తంగా బంద్, రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం అధికారులు రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించడం లేదు. రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోకపోతే ప్రజలందరినీ ఏకం చేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు

**గ్యానం వాసు**
**సిపిఎం మండల కార్యదర్శి వెంకటాపురం**

---



రహదార్లు అన్ని గుంత ల మ య మై ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం ప ట్టించుకోవ టం లేదు.. ఇసుక లారీలు నిత్యం తిరిగి రోడ్డు తో పాటు బ్రిడ్జి లు కూడా కులుతున్న చలనం లేదు ఇసుక పై వచ్చే ఆదాయం పై ఉన్న ప్రేమ ప్రజా అవసరాలపై లేదు

**కొప్పుల రఘుపతిరావు**
**మండల కార్యదర్శి, వాజేడు**

---



ఇది రెండు రాష్ట్రాలను కలిపే ప్రధాన రహదారి. వర్షం వచ్చాక రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది వాహనాలు పాడైపోతున్నాయి నిత్యం ఇసుక లారీలు తిరగడం వలన ఎవరైనా రోడ్ మీదకు వెళ్లాలంటేనే భయాపడాల్సి వస్తుంది ఈ లారీల వలన ప్రాణాలకు ముప్పే

అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

**బత్తుల శ్రీనివాసరావు**
**టిఆర్ఎస్ మండల సీనియర్**
**నాయకులు, వాజేడు**

# స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

**ఏటూర్ నాగారం డి డి 9 వార్త**

ఏటూర్ నాగారం ఎంపీపీ, ఎస్సీ జనరల్ .జడ్పీటీసీ ఎస్టీ జనరల్. గ్రామ పంచాయతీ బీసీ జనరల్. ఖరారు చేసిన రిజర్వేషన్ స్థానాలు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీయడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. ఏటూర్ నాగారం ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన ములుగు డిపిఓ దేవరాజ్. ఎంపీఓ కుమార్. ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో వార్డు సభ్యులు స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు.

**ఎంపీటీసీ లు.**

చిన్న బోయినపల్లి ఎస్టీ మహిళ. ఏటూర్ నాగారం 01ఎస్సీ మహిళా. ఏటూర్ నాగారం 2. బీసీ జనరల్. ఏటూరు నాగారం 3 బీసీ మహిళ. ఏటూర్ నాగారం 4 ఎస్టీ జనరల్. కొండాయి ఎస్సీ జనరల్. శంకరాజు పల్లి. బీసీ మహిళ. రామన్నగూడెం బీసీ జనరల్. చల్పాక జనరల్.

**ఏటూరునాగారం గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు :**

అల్లంవారిగణపురం ఎస్టి మహిళా
చల్పాక ఎస్టి జనరల్.
కొండాయి ఎస్టి మహిళా
.షాపెల్లి ఎస్టి జనరల్.
చిన్నబోయినపెల్లి ఎస్టి జనరల్.
శివాపురం ఎస్టి మహిళా .
ముళ్లకట్ట ఎస్టి జనరల్.
కోయగూడ ఎల్లాపూర్ ఎస్టి జనరల్
రామన్నగూడెం బిసి మహిళా
రోహీర్ ఎస్సీ జనరల్ .
శంకరాజుపల్లి ఓసీ జనరల్ .
ఏటూరునాగారం బీసీ జనరల్.

రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. వార్డుల వారీగా వార్డు సభ్యుల రిజర్వేషన్లు సైతం ఖరారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు. చిటమట రఘు. గంపల శివకుమార్. వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. ముక్కెర లాలయ్య. గండపల్లి సత్యం. కాజా పాషా. భోజరావు. చంద్రబాబు. మధు. ఎండి దావూద్. ఖలీల్ ఖాన్. గౌస్. తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

- **పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**డి డి 9 వార్త ములుగు ప్రతినిధి**

కలెక్టరేట్ ఆవరణం లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు



వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆట పాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు



- **తెలంగాణ సాధన కోసం, జీవితాంతం పోరాడిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ**
- **పిఏసి చైర్మన్ గాంధి**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 27,(డిడి9 వార్త):**

సెరిలింగంపల్లి డివిజన్ పరిధి ఆల్విన్ కాలనీలోని ఎల్లమ్మబండలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ

బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, తెలంగాణ సాధన కోసం, జీవితాంతం పోరాడిన నేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వకారణమని కొనియాడారు. ఉద్యమకారుడు, ప్రజాస్వామికవాది, అణగారిన వర్గాల పక్షపాతి, చాకలి ఐలమ్మ వంటి పీడితుల తరపున న్యాయపోరాటం చేసిన ప్రజాహిత న్యాయవాది అని గుర్తుచేశారు.దేశవ్యాప్తంగా పద్మశాలీలను సంఘటితం చేసిన ఘనత బాపూజీకే దక్కిందని పేర్కొన్నారు.మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ కోసం పోరాడిన బాపూజీ స్ఫూర్తి, మలి దశ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణనిచ్చిందని అన్నారు.రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి ప్రభుత్వం గౌరవించిందని, చేనేత రంగ కళాకారులకు ఆయన పేరుతో అవార్డులు అందజేస్తూ పద్మశాలీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా గణేష్, మహమ్మద్, కరీం, బిక్షమయ్యా, ఆంజనేయులు, ప్రకాష్, శివశంకర్, వంగరి విష్ణు, రాములు, వెంకటేశ్వర్లు, నవీన్, నర్సింగరావు, వెంకటనర్సిహ్మా, మోహన్, శ్రీనివాస్, నోముల ఆంజనేయులు, దయానంద్, వేలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యమే రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపుకు కారణం

- సీపీఎం ఆరోపణ



**భద్రాచలం, సెప్టెంబర్ 27 (డిడి9 వార్త):**

గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, పెరుగుతున్న గోదావరి వరద నేపథ్యంలో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ విస్తా కాంప్లెక్స్ మరియు నిత్య అన్నదాన సత్రం ముంపుకు గురయ్యాయని సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ తీవ్రంగా విమర్శించింది.

**శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి:**

సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, కరకట్ట స్లూయిజులు సరిగా నిర్వహించకపోవడం, పట్టణ డ్రైనేజీ బ్యాక్ వాటర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం వంటి కారణాల వల్లనే వరద నీరు కాంప్లెక్స్‌ను చుట్టుముట్టిందని ఆరోపించారు. ముంపుకు సంబంధించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయని ఫలితంగానే నేడు ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నిధులు కేటాయించాలని డిమాండ్:**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులు కేటాయించి కరకట్ట అభివృద్ధి చేపట్టాలని, అలాగే పట్టణంలోని డ్రైనేజీ బ్యాక్ వాటర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గడ్డం స్వామి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముంపు సమస్యను ఉపేక్షించకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం కమిటీ కోరింది.




# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**చర్ల, సెప్టెంబర్ 27 (డి డి 9 వార్త)**

ఈరోజు చర్ల మండల కేంద్రంలో నందీశ్వరుడు పుష్పవతి కళాభవన్ నందు స్థానిక సంస్థల ఎన్నికల కు సంబందించి ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ( పి.ఓ )లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి శాఖ అధికారి (ఎంపీడీవో) ఈదయ్య, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పీ.వీ. రమణ లు నిర్వహించారు. దీనిలో ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు, పాటించవలసిన సూచనల గురించి తెలియజేశారు. ఎన్నికల సమయంలో వారి బాధ్యతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటర్ యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని వారికి సరైన సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, అంగన్వాడీ ఉద్యోగులు,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా బతుకమ్మ

# కార్నివల్ నిర్వహించిన హెచ్ఎండిఎ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27, (డిడి9 వార్త):**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30, 2025 వరకు జరుగుతున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద రంగులారంగుల బతుకమ్మ కార్నివల్‌ను ఘనంగా నిర్వహించింది.

కార్నివల్‌తో ట్యాంక్ బండ్ మొత్తం రంగులు, సంగీతం, ఆనందంతో నిండిపోయి, పౌరులు మరియు సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు, బాలికలు బతుకమ్మలు ఆడి, జానపద గీతాలు పాడి, సాయంత్రాన్ని మరింత ఉత్సాహవంతంగా మార్చారు. సాయంత్రం 5 గంటల నుండి ట్యాంక్ బండ్ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఒకే చోట సంప్రదాయం, వంటకాలు, కళ, ఉత్సవాలు కలిసిపోయాయి.

ప్రధాన ఆకర్షణగా బతుకమ్మ ర్యాలీ నిర్వహించగా, హుస్సేన్ సాగర్‌లో తేలియాడిన బతుకమ్మ అందరినీ ఆకట్టుకుంది. ఆహార స్టాళ్లలో తెలంగాణ ప్రత్యేక వంటకాలు వడ్డించగా, గాజుల తయారీ, మెహందీ, బతుకమ్మ తయారీ వంటి కార్యకలాపాలు మహిళలు, పిల్లలను అలరించాయి. స్థానిక కళాకారులు తమ కళలను ప్రదర్శించగా, టోంగ రైడ్లు పాతకాలపు శోభను జోడించాయి. జానపద గేయాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పచ్చదనానికి ప్రాధాన్యం కల్పిస్తూ మొక్కలను కూడా పంపిణీ చేశారు.

అందంగా అలంకరించిన బతుకమ్మలను మోసుకుంటూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వచ్చిన మహిళల దృశ్యం ప్రత్యేకంగా నిలిచింది. వారి ఆనందభరితమైన పాల్గొనడం పండుగ విజయవంతమయ్యేలా చేసింది.





# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27,(డిడ9 వార్త ):**

మియాపూర్‌లో మదమంచి నాగసాయి జన్మదినం సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

"మానవ సేవే మాధవ సేవ" అనే స్ఫూర్తితో, "సేవలోనే ఆనందం అన్నదానంలోనే ఆరాధన" అనే నినాదంతో మియాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆకలితో ఉన్న వారికి భోజనం పంపిణీ చేస్తూ ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ "అన్నదానం కన్నా గొప్ప దానం లేదు. సమాజ సేవే మా ప్రతి కార్యక్రమం వెనుక ప్రధాన లక్ష్యం. మదమంచి నాగసాయి జన్మదినాన్ని స్మరణీయంగా మార్చేందుకు ఈ అన్నదానాన్ని ట్రస్ట్ ద్వారా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం నిజమైన పూజ. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండి సమాజం కోసం పని చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ సేవలో భాగస్వాములు కావాలి" అని అన్నారు.

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందనను పొందుతున్నాయని, ప్రజల మద్దతుతో పాటు రాజకీయ వర్గాల్లో కూడా మన్ననలు అందుకుంటున్నాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ రాంచందర్ గౌడ్, బాలమురళి, సుబ్బరాయుడు, వీరభద్రరావు, రమణ, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ, గోకినేని రమేశ్, మదమంచి వంశీ, దినేశ్ గౌడ్, కార్తిక్, బుచ్చిబాబు, రాహుల్, సతీష్, యలమంచి ప్రవీణ్, మధు, కామినేని వాసు, రమేశ్, బాబు, వీర, నిఖిల్, రాకేష్, జానేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు. పెద్దలు, యువతీయువకుల సమక్షంలో ఈ అన్నదానం విజయవంతంగా సాగింది.









# అప్రమత్తంగా ఉండండి



- **సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి**
- **మూసీ నది వరద ముంచెత్తిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(డిడి9 వార్త):**

మూసీ నది వరద ముంచెత్తిన ప్రాంతాలను శనివారం క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించారు. చాదర్ ఘాట్, మూసారం బాగ్, ఎంజీ బీ ఎస్, నార్సింగి ప్రాంతాల్లో వరద ఉధృతిని తనిఖీ చేసారు. చాదర్ ఘాట్ ప్రాంతంలో మూసీ నది ముంచెత్తిన నివాస ప్రాంతాలలో సహాయక చర్యలను పరిశించారు. నీట మునిగిన ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటూ స్థానికులకు విజ్ఞప్తి చేశారు. అక్కడ వరదలో చిక్కుకుని భవనాలపై ఉన్నవాళ్ళకి డ్రోన్స్ ద్వారా ఆహారం అందించడాన్ని పరిశీలించారు. గోడలు పూర్తిగా నీటమునిగాయి.. కూలే ప్రమాదం ఉంటుందని ఖాళీ చేయాలని హెచ్చరించారు. అయినా కొంతమంది అక్కడి నుంచి ఖాళీ చేసే పరిస్థితి కనిపించలేదు. ఎంజీబీ ఎస్ వద్ద మూసి నది రిటైనింగ్ వాల్ పడిపోవడంతో వరద లోపలకి ప్రవేశించిన ప్రాంతాలను పరిశీలించారు. దసరా సెలవుల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి యిబ్బంది లేకుండా హైడ్రా DRF సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. శుక్రవారం అర్ధ రాత్రి mgbs ప్రాంగణంలోకి వరద వచ్చినప్పుడు చేపట్టిన సహాయక చర్యలను కమిషనర్ అభినందించారు. వందలాది మంది ప్రయాణికులను సురక్షితంగా హైడ్రా DRF, పోలీస్, rtc, GHMC సిబ్బంది బయటకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. మూసీ వరదల దృష్ట్యా పరీవాహక ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ సూచించారు. NDRF, SDRF, GHMC, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు. నార్సింగి ప్రాంతంలో Orr మీదనుంచి గండిపేట నుంచి వస్తున్న వరద ఉధృతిని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించారు. అక్కడ సర్వీస్ రోడ్ల మీదుగా వరద ప్రవహించడాన్ని చూశారు. ఎవరు కూడా పొరపాటున ఆ మార్గంలో వెళ్లకుండా కాపలా కాయలని కోరారు.

**నలుగురిని కాపాడిన హైడ్రా DRF బృందాలు**

నార్సింగి మంచిరేవుల మధ్య ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో వరదలో చిక్కుకున్న నలుగురిని హైడ్రా DRF బృందాలు శుక్రవారం రాత్రి కాపాడాయి. ఉస్మాన్ సాగర్ (గండిపేట) గేట్లు ఎత్తడంతో భారీగా వచ్చిన వరదతో సర్వీసు రోడ్డు మీద నుంచి వరద పారుతోంది. ఆ మార్గంలో వెళ్లరాదని బారికేడ్లు పెట్టినా పట్టించుకోకుండా ఆటో ట్రాలీ లో రోడ్ దాటేందుకు ప్రయత్నించాడు డ్రైవర్. అప్పుడు ఆటో ట్రాలీలో డ్రైవర్ తో పాటు నలుగురు ఉన్నారు. కొంత దూరం వెళ్ళేసరికి వరద ఎక్కువ ఉండడంతో ఆటో ట్రాలీ ఆగిపోయింది. అక్కడ ఉన్న పోలీసులు, హైడ్రా DRF సిబ్బంది గమనించి వాళ్ళని సురక్షితంగా కాపాడారు. వాళ్లను ఒడ్డుకు చేర్చారు. ఆటో ట్రాలీ కి తాడు కట్టి DRF వెహికల్తో బయటకు లాగారు.

**ఎంజీబీఎస్ లో ప్రయాణికులను సురక్షితంగా..**

మూసీ నది ప్రవాహం పెరిగి శుక్రవారం అర్ధరాత్రి ఎంజీబీఎస్ bus స్టేషన్లోకి చేరిన వరద. ప్రయాణికులను సురక్షితంగా తాళ్ళ సాయంతో బయటకు తీసుకెళ్లిన హైడ్రా DRF సిబ్బంది.హైడ్రా డీఎఫ్ఓ యజ్ఞ నారాయణ, ఎస్ ఎఫ్ వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రయాణికులను భద్రంగా బయటకు తీసుకొచ్చిన DRF సిబ్బంది.




# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి

**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 27 డిడి 9 వార్త**

నిబంధనల మేరకు దాన్యం కొనుగోలు చేయాలని అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ సివిల్ సప్లై ములుగు, డి సి ఓ. డి ఆర్ డి ఏ. జిసిసి స్టేట్ హోల్డర్స్ వారి యొక్క సెంటర్ ఇంచార్జెస్ , బుక్ కీపీర్ల తో ఖరీఫ్ 202526 వారి కొనుగోలు పై అవగాహన సదస్సు . శిక్షణ తరగతులు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఇట్టి దాన్యం కొనుగోలు ఎలాంటి లోపాలు లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ఎఫ్ ఏ క్యూ. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు .ప్రతి సెంటర్ నందు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు మరియ తేమశాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రాలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

- **చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించిన హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 27(డి డి 9 వార్త):**

హైడ్రా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్వరాష్ట్ర సాధనలో ఆయన సేవలు గణనీయమైనవని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు కొనియాడారు. స్వాతంత్ర సాధనతో పాటు.. రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు ఆదరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



# ములుగు ఆత్మ చైర్మన్ గా రవీందర్ రెడ్డి నియామకం

**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 27 డిడి 9 వార్త**

ములుగు ఆత్మ చైర్మన్ గా రవీందర్ రెడ్డి ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ ములుగు ఆదేశములతో, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ-ములుగు ప్రొసీడింగ్ ప్రకారం, వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో ములుగు డివిజన్ స్థాయి రైతు సలహా కమిటీను రెండు సంవత్సరాల కాలానికి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కమిటీలో, కొండం రవీందర్ రెడ్డి దేవనగర్ గ్రామము, మల్లంపల్లి మండలము చైర్మన్గా, మొత్తం 22 మంది డైరెక్టర్లు సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు. ఈ సందర్భంగా, ములుగు డివిజన్ వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ తరపున ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి కి అందరికీ



మనఃపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వాట్సాప్ గ్రూపులో స్వాగతం - సుస్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. సురేష్ కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు ములుగు వ్యవసాయ డివిజన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా కానిస్టేబుల్ ఔదార్యం

- **విద్యాధరి ఫౌండేషన్‌కు రూ.10 వేలు విరాళం**

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 డిడి 9 వార్త**

సేవా కార్యక్రమాలకు తమవంతు చేయూతనిస్తూ బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ ఒకరు గొప్ప మనసు చాటుకున్నారు. కొత్తగూడెం కేంద్రంగా పనిచేస్తున్న విద్యాధరి ఫౌండేషన్‌కు ఆమె రూ. 10,000/ (పది వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ బి. పావని, శనివారం కొత్తగూడెంలో ఫౌండేషన్ అధ్యక్షులు బైరి రాజేష్ ఖన్నాకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ పావని మాట్లాడుతూ, విద్యాధరి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేదలకు, మారుమూల ప్రాంతాల ఆదివాసీలకు, అనాథలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. ఈ సేవలకు తనవంతు సహాయ సహకారమందించే ఉద్దేశంతోనే ఈ పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభ ఉండి ఉన్నత చదువులు చదువుకోలేని విద్యార్థినీ విద్యార్థులకు చేయూతనందిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు, పేద ప్రజలకు, అనాథలకు ఉపకరించే పలు సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదలకు, అనాథలకు సహాయ సహకారాలు అందించాలనుకునే దాతలు ఫౌండేషన్ సభ్యులను సంప్రదించవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విరాళం కార్యక్రమంలో విద్యాధరి ఫౌండేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.



సూర్యాస్తమయ కాంతులు జలాలపై విరజిమ్మి ప్రకృతి రమణీయతను మరింత అందంగా ఆవిష్కరించాయి ఈ అద్భుత దృశ్యం వాజేడు మండలంలో పూసూరు బ్రిడ్జి వద్ద డిడి9 వార్త చరవాణి లో బంధించబడింది

# హరిత భద్రాద్రి లో భాగస్వామ్యం గర్వకారణం

- **ఎస్.ఐ. రామకృష్ణ, ఎస్.ఐ. తిరుపతిరావు.**

**భద్రాచలం సెప్టెంబర్ 27 ( డిడి 9 వార్త )**

గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతర కృషి చేస్తూ భద్రాచలాన్ని హరిత భద్రాద్రిగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రి సంస్థకే దక్కుతుందని పట్టణ ఎస్.ఐ. రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ. తిరుపతిరావు అన్నారు. అటువంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగస్వాములం కావడం తమకు గర్వకారణం అని వారు పేర్కొన్నారు. శనివారం నాడు గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. రామకృష్ణ, ఎస్.ఐ. తిరుపతిరావు మాట్లాడుతూ, ఈరోజు భద్రాచలంలో ఎక్కడ చూసినా గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలే వృక్షాలుగా కనిపిస్తున్నాయని కొనియాడారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ ముమ్మందు మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, తిప్పన సిద్ధులు మాస్టార్, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్, బిర్రు సుధాకర్, చందు, నవీన్ తదితరులు, అలాగే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

- **రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ.**

**ములుగు ప్రతినిధి సెప్టెంబర్ 27 డి డి 9 వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం. సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి.సి., అన్ రిజర్వ్‌డ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్. టి., 02 ఎస్. సి., 04 బి. సి., 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి. మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్. టి., 01 ఎస్. సి., 03 బి. సి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

